మాజీ మంత్రుల ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పాల మూరు, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని దొడ్ల లొనిపల్లిలో శివరామాంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహోత్సవాలకు మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ క్యామ మల్లేశ్ పాల్గొన్నారు.

బాకీ లేకుండా బోనస్ చెల్లించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

- వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

లక్ష మందితో రైతు సదస్సు..

భూత్పూరు మండలం అమిస్తాపూర్‌లో ఈనెల 28న ఉదయం 10గంటలకు రైతు సదస్సు ప్రారంభమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. జిల్లా అధికారులతో వీడి యోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారని, రెండో రోజు 29న మహబూబ్‌నగర్ జిల్లా యేతర ప్రాంతాల నుంచి రైతులు హాజర వుతారన్నారు. 30న రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజర వుతారని వివరించారు. 30వ తేదీన సదస్సుకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రు కానున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్/ధన్వాడ, నవంబర్ 26 : మరికల్ మండలం పుసల్‌పాడ్, ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులకు మంగళవారం నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేట నియోజకవర్గంలోని ఆయా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూసల్‌పాడ్, కిష్టాపూర్ గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.40ల క్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున నిధులు వచ్చినట్లు తెలిపారు.

భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ శివారులో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభా ఏర్పాట్లను ఎస్పీ జానకి పరిశీలించారు. వాహనాల పార్కింగ్, స్టాల్స్ వివరాలు, స్టేజీ ఏర్పాట్లు, బందోబస్తుపై సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్‌కు సూచించారు.
– భూత్పూర్, నవంబర్ 26

మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 26 : డిగ్రీ పరీక్షలను పకడ్బందీగా నిర్వ హించాలని పీయూ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పాల మూరు యూనివర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి డిగ్రీ సెమిస్టర్-1, 3, 5 పరీక్షలు ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందానికి నియామక ఉత్తర్వులు అందజేశారు. డిగ్రీ పరీక్షలను సజా వూ నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని గదులను పర్యవేక్షించాలన్నారు. విధుల్లో అలసత్వం తగదని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంతరాలకు తావి వ్వొద్దని వీసీ సూచించారు. సమా ఖేంలో పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు విజయలక్ష్మి, శాంతిప్రియ, సెక్షన్ ఆఫీసర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మొదటి రోజు ప్రశాంతంగా..

పీయూ పరిధిలో మొదటి రోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పీయూ పరీక్షల నిర్వహణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మొత్తం 8,453 మంది విద్యార్థులకు గానూ 8,153 మంది హాజరు కాగా, 300టంది గైర్హాజరయ్యారని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Syed Khaleel Ahmed W/o Syed Khaja, age 44 years, Occ: Business, R/o H.No. 2-34, Kosgi Village & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్థిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No. 114 admeasuring 166.66Sq.Yrds out of Sy.No.1596/A/1, 1597/A1, 1608E1/1, 1609/B1, 1596/A/2, 1597/A/2, 1608E1/2, 1609/B/2, 1596/A/4, 1597/A/4, 1608/E1/4, 1609/B/4 situated at Kosgi village & Mandal, Narayanpet Dist., Which is bounded as under: **East:** 25" Road, **West:** Kosgi Narayanpet Road, **North:** Plot No.113, **South:** Plot No.115.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

సీఎం మాట నిలబెట్టుకోవాలి

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 26 : సమగ్ర శిక్ష ఉద్యో గులకు ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యో గుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడారు. 18 ఏం డ్లుగా విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే చాలాసార్లు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వానికి విన్నవిం చుకోవడం జరి గిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది కాంట్రాక్టు ఉద్యో గులమంతా సమ్మెలోకి వెళ్ల డానికి నోటీసు ఇవ్వడం జరి గిందన్నారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సిస్టమ్ అనాలసిస్ బాలరాజ్, టెక్నికల్ అసిస్టెంట్ నాగలక్ష్మి ఉన్నారు.

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
(Affiliated to JNTUH, Hyderabad. Approved by:AICTE & Govt. of Telangana) (Estd.1997)
(NAAC Accredited-UGC Autonomous) Dharmapur, Mahabubnagar-509001. www.jpnce.ac.in

WALK-IN-INTERVIEW on 27-11-2024

For the post of Principal and Assistant/Associate/Professors in CSE/ECE/Civil/EEE/Mech/H&S (Mathematics/Physics/ Chemistry/ English)/MBA/MCA Depts.

Eligible candidates are requested to **Walk-In from** 10.00 am to 4.00 pm for the above posts at the College Campus along with Resume, Aadhar, PAN and original certificates.

Salary & Qualification: As per AICTE/JNTUH norms. (**NET/SET/Ph.D** is essential for H&S).

For further details contact : 8886680017

Date:26-11-2024 **CHAIRMAN**

నాణ్యమైన భోజనం అందించాలి

తాటికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

భూత్పూర్, నవంబర్ 26 : విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండలంలోని తాటికొండ జెడ్పీహె చ్‌ఎస్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల రిజిస్టర్, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

దామర గ్ద, నవంబర్ 26 : మండల కేంద్రం తోపాటు బాపన్‌పల్లి, కానుకుర్తి గ్రామాల్లోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో కృష్ణారెడ్డి సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గదిని, ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని, పరిశుభ్రత పాటించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మహిపాల్, ప్రధా నోపా ధ్యా యులు కృష్ణారెడ్డి, అంబరిష్, నారాయణ, వీరప్ప పాల్గొన్నారు.

రాకొండ పాఠశాలలో భోజనం పరిశీలన..

మరికల్, నవంబర్ 26 : మండలంలోని రాకొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తాసీల్దార్ జమీల్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాజా కూరగాయలు కొనాలి

దేవరకద్ర, నవంబర్ 26 : నిత్యం తాజా కూరగాయలు కొను గోలు చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో బలరాం వంట ఏజెన్సీలకు సూచించారు. మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సామగ్రి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భుజించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు నిత్యం మెనూను కచ్చితంగా పాటించాలన్నారు. నాణ్యత లేని బియ్యం పాఠశాలకు వస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

మూసాపేట, నవంబర్ 26 : ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మూసాపేట మండలం చక్రాపూర్ గ్రామంలో అంగవాడీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు హైమాస్ట్ లైట్లను ప్రారం భించారు. అలాగే అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లిలో అంగన్‌వాడీ భవనం, ముత్యాలంపల్లిలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కృషి..

దేవరకద్ర రూరల్ (కొకుంట్ల), నవంబర్ 26 : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొకుంట్ల మండలం ఇప్రంపల్లి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో అంగన్‌వాడీ భవన నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి

భూత్పూర్, నవంబర్ 26 : త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీవో శ్రీదేవి కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు, వీధి వేర్వేరుగా ఉంటే మార్చుకునేం దుకు, కొత్త ఓటర్లకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రెహమాన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

మహ బూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 26 : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేం దుకు క్విజ్, ఆరోగ్యం, మైతాలజీ పోటీలు నిర్వహిం చడం అనందనీయమని డీఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం యశోద దవాఖాన ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, యశోద దవాఖాన డాక్టర్ శశిధర్‌రెడ్డి, ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.

పేట డిపోలో కార్తీక వనభోజనాలు

నారాయణపేట రూరల్, నవంబర్ 26 : పేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని జరుపుకొన్నారు. డిపో పరి ధిలోని అన్ని సెక్షన్‌ల ఉద్యో గులు వారి జీవిత భాగస్వా ములు హాజర య్యారు. ఈ సందర్భంగా డిపో పరి ధిలోని ఉద్యో గులకు క్రీడ పోటీలు నిర్వ హించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. మధ్యాహ్న వనభోజనంలో భాగంగా సామూ హికంగా భోజనాలు చేశారు. అనంతరం అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లకు డీఎం లావణ్య ప్రశం సాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిపో వెల్ఫేర్ బోర్డు సభ్యులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 26 : పీఎం విశ్వకర్మ పథకాన్ని కుల వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్ అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్‌లో వారం రోజుల పాటు కుల వృత్తుల్లో సాంకేతిక శిక్షణ పొందిన 20 మందికి మంగళవారం పేట పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు కార్యక్రమంలో ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.

స్కూల్ ఆటో బోల్తా

మహ్మదా బాద్, నవంబర్ 26 : స్కూల్ ఆటో బోల్తాపడి విద్యార్థులకు గాయా ళ్లైన ఘటన మహ్మదా బాద్ మండలంలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మహ్మదాబా డ్‌లోని గ్లోబల్ పంచశీల ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఆటో మంగంపేట్ తండా నుంచి విద్యార్థులను మంగళవారం ఎక్కిం చుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలు వురు విద్యార్థులు గాయప డ్డారు. స్థానికులు వెంటనే జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవా ఖానకు చికిత్స కోసం తరలించారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



కరుణాకర్‌రెడ్డి (ఫైల్)

భూత్పూర్, నవంబర్ 26 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి బీఆర్ఎస్ నాయకులు మృతి చెందిన ఘటన మండలంలోని పోతులమడుగు గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై చంద్ర శేఖర్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత కరు ణాకర్‌రెడ్డి (49) మంగళవారం తన పొలంలో కరి గెు చేస్తున్నాడు. ఈ క్రమంలో కేజ్‌వీల్స్ ఉన్న ట్రాక్టర్ ఒక్కసారిగా ముందుకు కదిలి కరు ణాకర్‌పై నుంచి వెళ్లగా మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కరు ణాకర్‌రెడ్డి మృతిపై మాజీ ఎమ్మెల్యే ఆల వెంక ట్రేశ్వర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రీడలతో శారీరక ధారుడ్యం

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అధికారులు

నారాయణపేట టౌన్, నవంబర్ 26 : క్రీడలతో శారీరక ధారుడ్యం, మానసికోల్లాసం కలు గుతాయని జెడ్పీ సీఈవో జ్యోతి అన్నారు. మంగళవారం పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో మాధ్యమిక, ఉన్నత, కళాశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వ హిం చా ఈ పోటీల్లో మొత్తం 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు. గెలు పొందిన విజేతలకు బహుమతులు, ట్రోఫీలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ ఖలీల్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, డీపీఆర్‌వో రషీద్, వసతి గృహాల వార్డెన్‌లు, వ్యాయామ ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

నిరసన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట టౌన్, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాము, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా ఎస్‌కేఎం, కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటూ తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. కేంద్రం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లతో కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8గంటల పని దినాలు, ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి యాదగిరి, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన జెడ్పీ సీఈవో

జడ్చర్ల, నవంబర్ 26 : జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఆన్ లై ప్రక్రియను మంగళవారం జెడ్పీ సీఈవో వెంక ట్‌రెడ్డి పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పులు లేకుండా కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. అదేవిధంగా ఏఒక్కరి వివరాలు కూడా మిస్‌కావద్దని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయకుమార్, ఏపీవో విజయ భాస్కర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

దేవరకద్ర రూరల్ (కొకుంట్ల), నవంబర్ 26 : కొకుంట్ల, చిన్నచింతకుంట మండలకేంద్రాల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. లాల్‌కోట, కొకుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు మురళీకృష్ణ, మంజులత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

పాల మూరు, నవంబర్ 26 : డిసెంబర్ 1వ తేదీన విశ్వ హిందూ ప రిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోక, కంఠస్థ పోటీల ను నిర్వ హించనున్నట్లు పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. 5 స్థాయిల్లో జిల్లా కేంద్రంలోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం వద్ద గల ప్రజ్ఞ పాఠశాలలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

దేవరకద్ర, నవంబర్ 26 : ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని డీటీ ఖలీద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీయువకులు బీఎల్ వోల వద్ద ఓటు హక్కు కోసం దర ఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ సృజన్‌కుమార్, ఆర్ఐ శరత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి



కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

ప్రపం చంలోనే భారత రాజ్యాంగం గొప్పదని, దాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పలు వురు వక్తలు అభిప్రాయప డ్డారు. మంగళవారం రాజ్యాంగ ప్రవేశిక దినోత్సవాన్ని మహ బూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతిని ధులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.



నారాయణపేట : నివాళులర్పిస్తున్న డీఎస్పీ లింగయ్య

మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి



నారాయణపేట : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్



పాలమూరు యూనివర్సిటీలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ చెన్నప్ప

ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

జడ్చర్లలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల, నవంబర్ 26 : జడ్చర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్ గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాగరాజు, జగన్ ఉన్నారు.

క్వింటా రూ.2,817 పలికిన ధాన్యం

జడ్చర్ల, నవంబర్ 26 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ ధాన్యానికి అత్యధికంగా క్వింటా రూ.2,817ధర పలికింది. మంగళవారం మార్కెట్‌కు 9,663 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యం అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,817ధర, కనిష్ఠంగా రూ.1,817, మధ్యస్తంగా రూ.2,553 ధర పలికింది. అదేవిధంగా 72 క్వింటాళ్ల హంస ధాన్యం అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.1,901 ధర వచ్చింది. 10 క్వింటాళ్ల శ్రీరాం గోల్డ్ రకం ధాన్యం అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,769 ధర పలికింది. అలాగే మార్కెట్‌కు 1,278క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,419, కనిష్ఠంగా రూ.2,020, మధ్యస్తంగా రూ.2,415 ధర పలికింది. అదేవిధంగా వేరు శనక్వింటాకు గరిష్ఠంగా రూ.6,826, కనిష్ఠంగా రూ.5,440, మధ్యస్తంగా రూ.6,826, జొన్నకు క్వింటాకు గరిష్ఠంగా రూ.3,202ధర లభించినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల అరెస్టు

బాలానగర్, నవంబరు 26 : మండలంలోని ఎల్‌హె ఛ్‌ఎస్ నాయకులు పలువురిని మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో మంగళవారం కొడంగల్‌కు బయలుదేరిన ఎల్‌హె ఛ్‌ఎస్ నాయకులు బిచ్యానాయక్, రాంజీనాయక్, గోపాల్‌నాయక్, శివకుమార్, మోహన్‌నాయక్‌లను అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు

మహబూ బ్‌నగర్ అర్బన్, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మంగళవారం ఎంపికలు నిర్వహించారు. వచ్చే నెల 6 నుంచి 9వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు అ